క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రామన్నపేట : రామన్నపేట 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామన్నపేటతో పాటు బోగారం, సిరిపురం, తుమ్మలగూడెం, నిధానపల్లి, లక్ష్మాపురం, కొత్తగూడెం, నీర్నెముల, కొమ్మాయిగూడెం, దుబ్బాక, జనంపల్లి, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాలకు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో బుధవారం బీఆర్ఎస్ పార్టీ రూరల్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం, మధ్యాహ్నం మున్సిపల్ పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఆత్మీయసమ్మేళనం ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, మహిళా, యువజన, కార్మిక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

జూన్ 2న ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు(ఎం): వచ్చే నెల 2న మండల కేంద్రంలోని పీఏస్ గార్డెన్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి పాల్గొంటారన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

మోటకొండూర్: మండలంలోని తేర్యాల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరస్వామి మాట్లాడుతూ.. గ్రామంలోని మురికినీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, ఎంపీఓ అరుణకుమారి, ఆర్ఐ సునిల్, ఆనంద్, సత్యనారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

మిల్లర్లపై చర్య తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : తేమ పేరుతో తరుగు తీస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్‌లు డిమాండ్ చేశారు. ధాన్యం తూకంలో తరుగు విధిస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వి.ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎండీ ఎజాజ్, శివ, మహబూబ్‌అలీ, ఎండీ జానీ, సంగిశెట్టి బాబు, వనం రవిందర్, బోయపల్లి మల్లేశం, రాములు, యాదయ్య, లింగస్వామి, యుగేందర్, మల్లేశం, మీనయ్య, ఎక్బాల్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్మికుల జేఏసీ నాయకుడు భాస్కర్ డిమాండ్ చేశారు. మంగవారం ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గణపతిరెడ్డి, కోశాధికారిగా వెంకటేశం, కన్వీనర్లుగా యాదమ్మ, ఈశ్వర్, భిక్షం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సలీం, సాయిలు, ఎల్లయ్య, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

భువనగిరిటౌన్ : రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. ట్రిబుల్‌ఆర్ భూ బాధితులు చేస్తున్న ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట రమేష్, భూ బాధితులు పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూపుల్లో ఆడియో రికార్డులు హల్‌చల్

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు, భూ కబ్జాలపై ఇటీవల అధికార, ప్రతిపక్ష నాయకుల ధర్నాలు, ఆరోపణలు, చేసుకున్నాయి. మంగళవారం భూకబ్జాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నాయకుడు, ఓ వ్యక్తికి జరిగిన భూములకు సంబంధించిన సంభాషణ ఆడియో రికార్డింగులు వాట్సప్ గ్రూప్‌లలో హల్‌చల్ చేయడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. దీంతో అక్రమార్కులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం అఖిలపక్ష పార్టీలు ధర్నాకు పిలుపునిచ్చాయి.

ఆరోగ్య సేవలో 'బోధి ధర్మ'

- బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా, ధ్యానంపై ఉచిత శిక్షణ
- వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ



యోగా శిక్షణ పొందుతున్న చిన్నారులు



యోగాసనాలు వేస్తున్న పురుషులు

భూదాన్‌పోచంపల్లి: ఉరుకులు పరుగులతో యాంత్రికంగా మారిన దైనందిత జీవితంలో పిల్లలు, పెద్దలు, పురుషులు, స్త్రీలు అని తేడా లేకుండా అందరూ మానసిక ఒత్తిడికిలోనై అనారోగ్యానికి గురువుతున్నారు. మానసిక ఒత్తిడిని జయించడానికి యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడుతున్న ప్రస్తుత తరుణంలో పట్టణ కేంద్రంలోని బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ యోగాలో ఉచిత శిక్షణ ఇస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ గత రెండేళ్లుగా పురుషులు, మహిళలు, పిల్లలకు వేర్వేరుగా యోగాలో శిక్షణ ఇస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది. ప్రతి రోజు ఉదయం పురుషులకు, సాయంత్రం మహిళలకు, వేసవి సెలవుల్లో ప్రత్యేకంగా పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో ఆరోగ్యం, మానసిక వికాసం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందించే విధంగా సూర్య నమస్కారం, ప్రాణాయామ, అడ్వాన్స్ యోగాసనాలు, ధ్యానంపై శిక్షణ ఇస్తున్నారు. అంతేకాక మన సంస్కృతి సంప్రదాయాల్లో భాగమైన సంస్కృత శ్లోకాలను నేర్పిస్తున్నారు.

వైద్య శిబిరాలు..

అదేవిధంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. ఇటీవల కాలంలో బీపీ, షుగర్, కీళ్లు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యోగాకు వచ్చేవారిని హైదరాబాద్, శక్తి పిరమిడ్ తదితర ధ్యాన కేంద్రాల క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్లి ధ్యానం, యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. యోగాలో శిక్షణ పూర్తిచేసుకొన్న చిన్నారులందరికీ జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.

యోగా నేర్చుకుంటున్నాను



వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొనేందుకు యోగా నేర్చుకుంటున్నాను. యోగాసనాలు చేయడం వల్ల రోజంతా హుషారుగా ఉంటుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడానికి ధ్యానం కూడా నేర్పిస్తున్నారు. ప్రతి రోజు గంటపాటు ఉచితంగా యోగా నేర్పిస్తున్నందుకు సంతోషంగా ఉంది.

– పింకీ, 5వ తరగతి, భూదాన్‌పోచంపల్లి

పిల్లలకు ప్రత్యేక శిక్షణ



వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా పిల్లలకు యోగాలో ఉచిత శిక్షణ ఇస్తున్నాం. యోగా, ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను చెప్పడం కాకుండా చేసి చూపిస్తున్నాం. అలాగే పురుషులు, మహిళలకు సైతం యోగాలో శిక్షణ ఇస్తున్నాం. ప్రతిఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి.

– కొయ్యడ సంధ్య, యోగా శిక్షకురాలు

ఉచితంగా ఆరోగ్య పరీక్షలు



కరోనా తర్వాత ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి పౌష్టికాహారంతో పాటు యోగా, ధ్యానంపై శ్రద్ధ వహిస్తున్నారు. అందుకే బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ పేరిట యోగాలో ఉచిత శిక్షణ ఇస్తున్నాం. వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.

– సీత భాస్కర్, బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు

అన్నపూర్ణ క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అన్నపూర్ణ క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పట్టణంలోని కచ్చీరు స్థలాన్ని కాపాడాలని వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంటున్న కూరగాయల మార్కెట్‌కు సంబంధించిన రూ.4కోట్ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. గతంలో చేసిన పనుల పెండింగ్ బిల్లులు ఇప్పించాలని 8వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ కోరారు. ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన తరువాత సెట్‌బ్యాక్ నిబంధనలను పర్యవేక్షించాలని 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల సూచించారు. కొత్త విద్యుత్ స్తంభాలు, మూడో వైరు వేయాలని కౌన్సిలర్ కామిశెట్టి శైలజ కోరారు. పాత ఊరిలోని శ్మశానవాటిక రోడ్డు కోసం రూ. 50లక్షలు, అన్నపూర్ణ క్యాంటీన్‌కు రూ.30లక్షల మంజూరు, ఇంటి పన్నులు తగ్గించాలని, నాగులకుంటను పార్కుగా తీర్చిదిద్దాలని, గాంధీపార్కును అభివృద్ధి చేయాలని, అన్ని వార్డుల్లో రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. సమావేశంలో కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు..

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులను తగ్గించాలని, ట్రాఫిక్ పోలీసులు ఇష్టానుసారంగా వేస్తున్న చలాన్‌లను నిలిపివేయించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణకార్యదర్శి బండారు నర్సింహ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ దండ హిమబిందు, నాయకులు పాష, అరుణ్‌కుమార్, దాసు, మల్లస్, శ్రీనివాస్, శ్రావణ్ ఉన్నారు.

చౌటుప్పల్ : రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కామిశెట్టి శైలజ, కాసర్ల మంజుల, పోలోజు వనజ, సందగళ్ల విజయ, విజయలక్ష్మీ, ఉబ్బు వరమ్మ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన కడగంచి రమేష్‌కు మంజూరైన రూ. 2లక్షల ఎల్‌ఓసీని మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నిరంజన్, నాయకులు ఎండీ ఖయ్యూం, శంకర్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



భువనగిరి : సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్: మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీ రోడ్లు, అండర్ డ్రైయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి గ్రామానికి నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, సర్పంచ్ లతరాజేష్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని 14వ వార్డులో గల హుస్నాబాద్‌లో మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, బీబీనగర్ ఎంపీపీ సుధాకర్, కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం



యాదగిరిగుట్ట : సీఐటీయూ జెండావిష్కరిస్తున్న నాయకులు



బొమ్మలరామారం : సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న దాసరి పాండు

యాదగిరిగుట్ట: కార్మికుల సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొబ్బరి కాయల హమాలీలి యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కంబాల స్వామి, చుక్కల వెంకటేశం, నాయకులు శ్రీశైలం, వెంకట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, పాండు, మాయ కృష్ణ, భాగ్య, ఈశ్వర్ ఉన్నారు. అలాగే సీఐటీయూ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ఆవిష్కరించారు కార్యక్రమంలో బందెల ఎల్లయ్య, కొండయ్య, వెంకటయ్య, నర్సింహ, నిర్మల, శాంతమ్మ, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జెండావిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం, బాబు, పెంటమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాస్తు పూజ, హోమం, ధ్వజస్తంభ పూజ, పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ పూజారులు, అర్చకులు వేద మంత్రోచ్చారణలతో నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బెజుగం సంతోష్, ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్, భక్తులు బల్ల బద్రినారాయణ, రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, పులిగిల్ల నర్సింహులు, నంగునూరి కృష్ణమూర్తి, బెజుగం శేఖర్, బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింహులు, పెంట సత్యనారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన అంతరి బాలస్వామి(42), బండసోమారం గ్రామానికి చెందిన వరికుప్పల నర్సమ్మ(65)లు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ. 30 వేల చొప్పున ఆర్థికసాయాన్ని పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, మహేందర్, భూర్యా, సౌజన్య, లక్ష్మి, మల్లారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన చాడ నరసింహ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల నర్సయ్య పరామర్శించి రూ. 5 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దానయ్య, నరసింహారెడ్డి, ఎలిమినేటి సంతోష్ , కుమార్ ఎల్లయ్య పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి పండుగ



బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

వలిగొండ : మండల కేంద్రంలో జరుగుతున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకలు, రేణుకా ఎల్లమ్మ జమదగ్ని కల్యాణ మహోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృత అభిషేకం, జలాభిషేకం వేద పండితులు శాస్త్రోతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోదా కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



ఆత్మకూరు(ఎం) : ఆనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామం ఉన్నత పాఠశాలలో చదివిన 1988–89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ముస్కీమ్, ధర్మ గోవర్ధన్ రెడ్డి, భిక్షపతి, పాండురంగరావు, పూర్వ విద్యార్థులు చాపురం నర్సింహులు, నజీరుద్దీన్, ప్రవీణ్, సుదర్శన్, యాదగిరి, బాల్ నర్సు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001–02 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనువాసరెడ్డి, ఆనాటి ఉపాధ్యాయులు నగేష్, మల్లేశం, సైదిరెడ్డి, శ్రీశైలం, రఫిక్, నర్సయ్య, నాగబ్రహ్మాచారి, యాకూబ్‌అలీ, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి



సమ్మేళనంలో మాట్లాడుతున్న రాజవర్ధన్ రెడ్డి

వలిగొండ : బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టేకులసోమారంలోని ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సంస్థాగతంగా అత్యంత బలంగా ఉందని, కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం, బలగమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, సురకంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమత నరేందర్ రెడ్డి, కునపూరి కవిత, శ్రీరాముల నాగరాజు, గూడూరు శ్రీధర్రెడ్డి, రేపాక ప్రదీప్ రెడ్డి ,గుర్రం లక్ష్మారెడ్డి, దేగల పాండరి, ఎమ్మె లింగస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్ సమస్యలపై అభిప్రాయ సేకరణ



బొమ్మలరామారం : రైతులతో మాట్లాడుతున్న సాదిక్ ఫౌండేషన్ సభ్యులు

గుండాల : మండలంలోని అనంతారం గ్రామంలో సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధరణి పోర్టల్‌పై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాధిక్ పలువురు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. రైతుల అభిప్రాయాలను, నివేదికలను హైకోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల హైకోర్టు ధరణిపై రాష్ట్ర ప్రభుత్వానికి జారీ చేసిన ఉత్తర్వుల తెలుగు అనువాద కాపీలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మ డెన్నిస్‌రెడ్డి, ఉప సర్పంచ్ సోమనర్సయ్య, ఫౌండేషన్ సభ్యుడు అమీర్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : ధరణి సమస్యలు పరిష్కరించాలని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ అన్నారు. మంగళవారం మండలంలోని నాంచారిపేట గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధరణిలో రావాలనుకుంటున్న మార్పులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటికి పరిష్కారాలను చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల వినోదసుధాకర్‌రెడ్డి, మహిళా గ్రూప్ లీడర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలానికి చెందిన ఏపూరి కిరణ్‌కుమార్‌కు రూ. 60వేలు, జి. కావ్యకు రూ. 30వేలు, రాజుకు రూ.8వేలు, మక్కెని మల్లేష్‌కు రూ.27 వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం హైదారాబాద్‌లో ఆయన నివాసంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, నాయకులు పల్లె గోవర్ధన్‌రెడ్డి, జెక్కిడి ధన్వంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, లారీ భిక్షం, గాలయ్య, యాదిరెడ్డి, ఎడ్ల సత్తయ్య, ముత్యాలు, భాలకృష్ణ, భానుచందర్ పాల్గొన్నారు.

ప్రజా గర్జన కరపత్రం ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: జూన్ 4న భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించనున్న సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం కరపత్రాలును సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బచ్చనగోని గాలయ్య, మంచాల జంగయ్య, కె.శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, సంజీవ, యాదయ్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి, ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు రూ. 20,000ల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, రమేష్, పాండు, బాలరామ్‌గౌడ్, బైరి కాళి, సుధాకర్, లక్ష్మి, భాస్కర్, సందీప్, కరుణాకర్ పాల్గొన్నారు.

కేవ్లాతండాలో బోనాలు

తుర్కపల్లి: మండలంలోని కేవ్లాతండాలో ఎల్లమ్మ, దుర్గమ్మకు బోనాలలల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు సప్పులతో, పోతరాజు ఆటలతో వైభవంగా తండాలో ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల బీర్ల అయిలయ్య, పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నిఖిల్, బద్దూనాయక్, హరినాయక్, రవినాయక్, భాస్కర్ నాయక్, ఉపసర్పంచ్ సీతరాజు పాల్గొని పూజలు చేశారు.

నీరా కేంద్రం నిర్మాణ పనులు పూర్తిచేయాలి

భువనగిరి : మండలంలోని నందనం గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న నీరా కేంద్ర నిర్మాణ పనులను పూర్తి చేయాలని మంగళవారం మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోలీడర్ కుదుదుల నగేష్ అన్నా రు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేయనున్న నీరా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తాటి ఉత్పత్తుల పేరుతో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం నీరా ఉత్పత్తి చేసే కేంద్రంగా మాత్రమే ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కల్పన, ఎంపీటసీ పారిజాత, శ్రీనివాస్, శంకర్‌బాబు, చంద్రమౌళి, దానయ్య, రాము, రాములు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఎంపీపీ సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బండారి రమేష్, రొంపి భిక్షపతి, రాజయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర సంతోషరమేష్, నాయకులు దర్శన్‌గౌడ్, ఆనంద్, పోచయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రామలింగంపల్లి ఎంపీటీసీ సభ్యులు ఏర్వ హేమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు.మండలంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. ఆ యన వెంట సర్పంచ్ కళ, మల్లేష్, శ్రీహరి, శ్రీకాంత్, నందు, మోహన్, శేఖర్, సత్యనారాయణ ఉన్నారు.

గుంటి గణేష్‌కు నివాళి

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పిడుగు పడి మృతి చెందిన గుంటి గణేష్ మృతదేహాన్ని మంగళవారం గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలం, సత్యనా రాయణ, మల్లేశం, జహంగీర్, లింగయ్య, భాస్కర్, చంద్రయ్య, రాములు, శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

నాలుగు వాహనాలు ఢీ.. వ్యక్తికి గాయాలు

భువనగిరి : వరుసగా నాలుగు వాహనాలు ఢీకొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో మట్టిలోడుతో భువనగిరి వైపు వస్తున్న టిప్పర్ వాహనం ముందున్న యాక్టివాను ఢీ కొట్టింది. దీంతో ఆ వాహనం ముందున్న మరో బైకును ఢీ కోట్టగా ఆ బైక్ దాని ముందు వెళ్తున్న కారును ఢీ కొట్టింది. దీంతో యాక్టివా పై ఉన్న మెంట నవీన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.